# ప్రథమ అధ్యక్షత్వ మరియు దర్శించి బోధించు సందేశములు, మే 2013
# ప్రథమ అధ్యక్షత్వ సందేశము, మే 2013

## విధేయత దీవెనలను తెచ్చును

**అధ్యక్షులు థామస్ ఎస్. మాన్‌సన్ చేత**

మనము దేవుని ఆజ్ఞలకు విధేయులమైనప్పడు, మన గొప్ప ప్రశ్నలకు సత్యము యొక్క జ్ఞానము మరియు జవాబులు మనకు వస్తాయి.

నా ప్రియమైన సహోదర సహోదరిలారా, ఈ ఉదయము మీతో ఉండుటకు నేను ఎంతగా కృతజ్ఞత కలిగియున్నాను. మీకు ప్రసంగించు అధికృతకు నేను స్పందించుచుండగా మీ విశ్వాసము మరియు ప్రార్ధనలందు ఆసక్తిని నేను కోరుచున్నాను.

యుగములంతటా, స్త్రీ, పురుషులు ఈ మర్త్య ఉనికి, దానిలో వారి స్థానము మరియు ఉద్దేశ్యము గురించి, అదేవిధంగా శాంతి మరియు సంతోషమునకు మార్గము కొరకు జ్ఞానమును మరియు అవగాహన కొరకు వెదికారు. అటువంటి పరిశోధన మనలో ప్రతీఒక్కరి చేత చేయబడింది.

ఈ జ్ఞానము మరియు అవగాహన సమస్త మానవాళికి లభ్యమగును. అవి నిత్యమైన సత్యములందు ఉన్నవి. సిద్ధాంతము మరియు నిబంధనలు, 1 అధ్యాయము, 39 వచనములో, మనము చదువుతాము: "ఇదిగో, చూడుము, ప్రభువైన దేవుడు, మరియు ఆత్మ సాక్ష్యము వహించును, సాక్ష్యము సత్యము, మరియు సత్యము శాశ్వతముగా మరియు ఎప్పడూ స్థిరముగా ఉండును."

కవి వ్రాసెను:

పరలోకములు తరలిపోయినా మరియు భూమి యొక్క ఊటలు పగిలిపోయినా,
సత్యము, ఉనికి యొక్క మొత్తము, మిక్కిలి చెడ్డదానిని సహించును,
నిత్యమైనది, మారనిది, అనంతమైనది.1

"అటువంటి సత్యము ఎక్కడ కనుగొనబడును, మరియు మనము దానిని ఎలా గుర్తిస్తాము?" అని కొందరు అడగవచ్చు. 1833 మేలో, ఒహైయో, కర్ట్‌లాండ్ వద్ద ప్రవక్త జోసఫ్ స్మిత్ ద్వారా ఇవ్వబడిన బయల్పాటులో, ప్రభువు ప్రకటించారు:

"సత్యము అవి ఇప్పడు ఉన్నట్లుగా, మరియు అవి ఉండినట్లుగా, మరియు అవి రాబోవు విషయముల జ్ఞానము. . . .

"సత్యము యొక్క ఆత్మ దేవునిది. . . .

"అతడు దేవుని ఆజ్ఞలను పాటిస్తే తప్ప ఏ మనుష్యుడు సంపూర్ణతను పొందలేడు.

"(దేవుని యొక్క) ఆజ్ఞలు పాటించువాడు సత్యమునందు అతడు మహిమపరచబడి మరియు అన్ని విషయాలు తెలుసుకొను వరకు సత్యము మరియు వెలుగును పొందుతాడు."2

ఎటువంటి మహిమకరమైన వాగ్దానము! "(దేవుని) ఆజ్ఞలు పాటించువాడు సత్యమునందు అతడు మహిమపరచబడి మరియు అన్ని విషయాలు తెలుసుకొను వరకు సత్యము మరియు వెలుగును పొందుతాడు."

సువార్త యొక్క సంపూర్ణత పునఃస్థాపించబడినప్పడు ఈ జ్ఞానవృద్ధిగల యుగములో, పట్టిక లేకుండా సముద్రయానము చేయుట లేక సత్యమును వెదకుటలో గుర్తింపబడని రోడ్లను ప్రయాణించుట, మీకు లేక నాకు అవసరములేదు. ప్రేమగల పరలోక తండ్రి మన గమనమును నిర్దేశించారు మరియు విఫలము కాని మార్గదర్శిని---విధేయతను కూడ ఇచ్చారు. సత్యము యొక్క జ్ఞానము మరియు మన గొప్ప ప్రశ్నలకు జవాబులు మనము దేవుని ఆజ్ఞలకు విధేయులమైనప్పడు మనకు వచ్చును.

మన జీవితములంతటా మనము విధేయత నేర్చుకుంటాము. మనము చాలా చిన్నవారిగా ఉన్నప్పడు ప్రారంభించి, మనల్ని శ్రద్ధ తీసుకొను బాధ్యతగల వారు మన భద్రతను నిశ్చయపరచుటకు సూచనలు మరియు నియమములను ఏర్పరిచారు. అటువంటి నియమములను పూర్తిగా మనము పాటించిన యెడల, జీవితము మనందరికి సరళమైనదగును. అయినప్పటికిని, మనలో అనేకులు, విధేయులుగా ఉండాలి అనే జ్ఞానము అనుభవము ద్వారా నేర్చుకుంటాము.

నేను పెద్దవాడనగుచున్నప్పడు, ప్రతి వేసవి, జూలై ప్రారంభము నుండి సెప్టెంబరు ప్రారంభము వరకు, యూటాలోని ప్రోవో కాన్యాన్‌లో వివియన్ పార్కులో మా కాబిన్‌లో నా కుటుంబము నివసించేది.

ఆ స్వేచ్ఛగల దినములలో నా మంచి స్నేహితులలో ఒకరు, డాన్నీ లార్సన్, అతని కుటుంబము కూడ వివియన్ పార్కులో ఒక చిన్నగదిని స్వంతంగా కలిగియున్నారు. ప్రతీరోజు అతడు, నేను ఏరు మరియు నదిలో చేపలను పడుతూ, రాళ్లను మరియు ఇతర విలువైనవి ఏరుతూ, త్వరగా నడుస్తూ, ఎక్కుతూ, మరియు ప్రతీరోజులో ప్రతి గడియ, ప్రతి నిముషమును ఆనందిస్తూ ఈ బాలుర పరదేశములో తిరిగేవారము.

ఒక ఉదయము డాన్నీ మరియు నేను ఆ సాయంత్రము మా కాన్యాన్ స్నేహితులతో చలిమంటను వేద్దామని కోరాము.

మేమందరము కూడుకొనుచోట దగ్గరున్న మైదానములో ఒక ప్రదేశమును శుభ్రపరచుట మాకు అవసరమైంది. మైదానమును కప్పిన జూన్ గడ్డి ఎండిపోయి మరియు గుచ్చుకుంటున్నది, మా ఉద్దేశములకు సరిపోనిదిగా మైదానమును చేసింది. ఒక పెద్ద, గుండ్రని ప్రాంతమును శుభ్రపరచాలని ఉద్దేశిస్తూ, మేము పొడుగైన గడ్డిని పెరికివేయుట ప్రారంభించాము. మా బలమంతటితో పెరికాము మరియు లాగాము, కాని మేము చేయగలిగినదంతా మొండిగా ఉన్న కలుపు మొక్కలు కొన్ని మాత్రమే తీయగలిగాము. ఈ పనికి రోజంతా అవసరమని మాకు తెలుసు, మరియు అప్పటికే మా బలము, ఉత్సాహము క్షీణించసాగాయి.

ఆపై పరిపూర్ణమైన పరిష్కారముగా నేను అనుకొన్నది నా ఎనిమిది సంవత్సరాల మదిలోనికి వచ్చింది. నేను డాన్నీతో అన్నాను, "మనము చేయవలసినదంతా ఈ కలుపు మొక్కలను కాల్చివేయుట. మనము కేవలము కలుపు మొక్కలలో ఒక వృత్తమును కాల్చివేద్దాము!" అతడు వెంటనే ఒప్పుకున్నాడు, మరియు కొన్ని అగ్గిపుల్లలు తేవటానికి నేను మా కాబిన్ వద్దకు పరుగెత్తాను.

అటువంటి ఎనిమిది సంవత్సరాల చిన్న వయస్సులో అగ్గిపుల్లలు ఉపయోగించుటకు మేము అనుమతించబడ్డామని మీలో ఎవరు అనుకోవద్దు, పెద్ద వారి పర్యవేక్షణ లేకుండా వాటిని ఉపయోగించుటకు డాన్నీ, నేను నిషేధించబడ్డామని నేను స్పష్టము చేయగోరుచున్నాను. ఇరువురము అగ్ని వలన అపాయములను గూర్చి పలుమార్లు హెచ్చరించబడ్డాము.

అయినప్పటికిని, నా కుటుంబము అగ్గిపుల్లలు ఎక్కడ పెడతారో నాకు తెలుసు మరియు మేము ఆ మైదానమును శుభ్ర పరచాల్సినవసరమున్నది. రెండవ ఆలోచన ఎక్కువ లేకుండా, నేను మా కాబిన్ వద్దకు పరుగెత్తి, ఎవరూ చూడటం లేదని నిశ్చయపరుస్తూ, కొన్ని అగ్గిపుల్లలు తీసుకున్నాను. వెంటనే వాటిని నా జేబులలో ఒకదానిలో దాచాను.

డాన్నీ వద్దకు తిరిగి పరిగెత్తాను, మరియు మా సమస్యకు పరిష్కారము నా జేబులో ఉన్నదని ఉత్సాహము పొందాను. మాకు కావలసిన మేరకు మాత్రమే అగ్ని కాలుతుందని తరువాత ఏదోవిధంగా ఇంద్రజాలంగా దానికదే ఆరిపోతుందని అనుకొనుట నాకు గుర్తున్నది.

నేను ఒక రాయిపై ఒక అగ్గిపుల్లను గీసాను మరియు ఎండిన జూన్ గడ్డిని మంట పెట్టాను. అది పెట్రోలులో ముంచినట్లుగా అంటుకొన్నది. మొదట కలుపు మొక్కలు అదృశ్యమగుటను మేము గమనించినప్పడు, డాన్నీ, నేను పులకరించాము, కాని మంట దానికదే ఆరిపోదని వెంటనే స్పష్టమయ్యింది. దానిని ఆపటానికి మేము చేయగలదేమీ లేదని గ్రహించినప్పడు, మేము భయపడ్డాము. క్రూరమైన మంటలు కొండపైన అడవి గడ్డిని తాకి, దేవదారు వృక్షములు మరియు వాటి దారిలో ఉన్న ప్రతీదానికి హాని కలిగిస్తూ వెళ్లసాగాయి.

చివరకు సహాయము కొరకు పరుగెత్తుట తప్ప మాకు ఏ ఎంపిక లేదు. వెంటనే వివియన్ పార్కులో అందుబాటులో ఉన్న స్త్రీ, పురుషులందరు తడి గోనెసంచులతో వెనక్కి, ముందుకు పరుగెత్తుతూ, వాటిని ఆపివేసే ప్రయత్నములో మంటలను కొట్టారు. కొన్ని గంటల తరువాత మిగిలిన నిప్పులు ఆరిపోయాయి. చివరకు మంటలు తాకబోయే గృహాల వలె పెద్ద వయస్సుగల వృక్షములు కాపాడబడినవి.

ఆ రోజు డాన్నీ మరియు నేను అనేక కష్టమైనవి కాని ముఖ్యమైన పాఠములను నేర్చుకున్నాము---దీనిలో స్వల్పమైనది కానిది విధేయత యొక్క ప్రాముఖ్యత.

మన భౌతిక భద్రతను నిశ్చయపరచుటకు సహాయపడుటకు నియమములు మరియు చట్టములున్నవి. అదేవిధంగా, మన ఆత్మీయ భద్రతను నిశ్చయపరచుటకు సహాయపడుటకు ప్రభువు సూచనలు మరియు ఆజ్ఞలను ఇచ్చారు, ఆవిధంగా మనము తరచుగా కపటమైన మర్త్య ఉనికిని విజయవంతంగా దాటునట్లు మరియు చివరకు మన పరలోక తండ్రి వద్దకు తిరిగి వెళ్లగలము.

శతాబ్ధముల క్రితం, జంతువుల బలి ఆచారములో మునిగిన తరమునకు, సమూయేలు ధైర్యముగా ప్రకటించాడు: "బలులు అర్పించుట కంటె ఆజ్ఞను గైకొనుట, మరియు పొట్టేళ్ల క్రొవ్వును అర్పించుటకంటె మాట వినుటయు శ్రేష్ఠము."3

ఈ యుగములో, ఆయనకు "సమ్మతిగల హృదయము, మరియు మనస్సుగల వారు కావలెను,ఈ కడవరి దినములలో సమ్మతి మరియు విధేయత గలవారు సీయోను దేశము యొక్క మేలును భుజిస్తారు,"4 అని ప్రభువు జోసఫ్ స్మిత్‌కు బయల్పరిచారు.

ప్రాచీన మరియు ఆధునిక ప్రవక్తలందరు, విధేయత మన రక్షణకు ఆవశ్యకమైనదని ఎరుగుదురు. నీఫై ప్రకటించెను, "నేను వెళ్లి మరియు ప్రభువు ఆజ్ఞాపించిన కార్యములను చేయుదును."5 మిగిలినవారు తమ విశ్వాసము మరియు తమ విధేయ తయందు తొట్రిల్లినప్పటికిని, ప్రభువు అతడిని అడిగిన దానిని చేయుటకు నీఫై ఒక్కసారి కూడా విఫలముకాలేదు. ఫలితంగా చెప్పబడని తరములు దీవించబడినవి.

విధేయతను గూర్చి ఆత్మ-ప్రేరేపించు వృత్తాంతము అబ్రహాము మరియు ఇస్సాకులది. దేవుని ఆజ్ఞకు విధేయతయందు, తన ప్రియమైన ఇస్సాకును ఒక బలిగా ఇచ్చుటకు, మోరియా ప్రదేశములోనికి తీసుకొనివెళ్ళుట ఎంత బాధాకరంగా కష్టమైనది. నియమించబడిన స్థలమునకు అతడు ప్రయాణించినప్పడు, అబ్రహాము హృదయము యొక్క భారమును మనము ఊహించగలమా? అతడు ఇస్సాకును బంధించి, బలపీఠముపై అతడిని పడుకోబెట్టి, మరియు అతడిని చంపుటకు కత్తిని తీసుకొన్నప్పడు, నిశ్చయముగా వేదన అతని శరీరమును నాశనము చేసి మరియు అతని మనస్సును

హింసించియుండవచ్చు. సందేహించని విశ్వాసముతో మరియు ప్రభువునందు తిరుగులేని నమ్మకముతో, అతడు ప్రభువు ఆజ్ఞకు స్పందించాడు: “ఆ చిన్నవాని మీద చేయ్యి వేయకుము; అతని నేమియు చేయకుము; నీకు ఒక్కడైయున్న నీ కుమారుని నాకియ్య వెనుతీయలేదు గనుక నీవు దేవునికి భయపడువాడవని ఇందువలన నాకు కనబడుచున్నదనెను.”6 అబ్రహాము పరీక్షించబడ్డాడు మరియు పరిశోధించబడ్డాడు, అతని విశ్వాసము మరియు విధేయత కొరకు ప్రభువు అతనికి ఈ మహిమకరమైన వాగ్దానమిచ్చాడు: “నీవు నా మాట వినినందున భూలోకములోని జనములన్నియు నీ సంతానమువలన ఆశీర్వదించబడును.”7

అటువంటి నాటకీయమైన మరియు గుండెను నలిపివేయు విధానములో మన విధేయతను రుజువు చేయుటకు మనము అడగబడనప్పటికినీ, అదేవిధమైన విధేయత మననుండి అవసరమగును.

1873 అక్టోబరులో అధ్యక్షులు జోసఫ్ ఎఫ్. స్మిత్ ప్రకటించారు, “విధేయత పరలోకము యొక్క మొదటి చట్టము.”8 అధ్యక్షులు గార్డన్ బి. హింక్లీ అన్నారు, “కడవరి దిన పరిశుద్ధుల యొక్క సంతోషము, కడవరి దిన పరిశుద్ధుల యొక్క శాంతి, కడవరి దిన పరిశుద్ధుల యొక్క పురోభివృద్ధి, కడవరి దిన పరిశుద్ధుల యొక్క అభివృద్ధి, ఈ జనుల యొక్క నిత్య రక్షణ మరియు ఉన్నత స్థితి దేవుని . . . యొక్క ఉపదేశములకు విధేయతయందు నడుచుటలో ఉన్నది.”9

ప్రవక్తల యొక్క అధికారిక ముద్ర విధేయత; అది యుగములంతటా వారికి బలమును మరియు జ్ఞానమును ఇచ్చింది. మనము అదేవిధంగా, ఈ బలము మరియు జ్ఞానము యొక్క మూలాధారమును హక్కుగా కలిగియున్నామని గ్రహించుటకు మనకు ముఖ్యమైనది. ఈరోజు మనము దేవుని ఆజ్ఞలకు లోబడినప్పుడు మనలో ప్రతిఒక్కరికి అది వెంటనే లభ్యమగును.

సంవత్సరములంతటా ప్రత్యేకంగా విశ్వాసముగా మరియు విధేయులుగా ఉన్న లెక్కలేనంతమంది వ్యక్తులను నేను ఎరుగుదును. నేను వారి చేత దీవించబడ్డాను మరియు ప్రేరేపించబడ్డాను. అటువంటి ఇద్దరి వృత్తాంతమును నేను మీతో పంచుకోనా.

వాల్టర్ క్రాజ్ సంఘము యొక్క దృఢమైన సభ్యుడు, రెండవ ప్రపంచయుద్ధము తరువాత తూర్పు జర్మనీగా పిలవబడిన దానిలో అతడు తన కుటుంబముతో నివసిస్తున్నాడు. ఆ సమయమందు ప్రపంచములోని ఆ ప్రాంతములో స్వేచ్ఛ కొదువుగా ఉండుట వలన అతడు ఎదుర్కొన్న కష్టములను లక్ష్యపెట్టకుండా, సహోదరుడు క్రాజ్ ప్రభువును ప్రేమించి, సేవించిన మనుష్యుడు. అతడు తనకివ్వబడిన ప్రతి పనిని విశ్వాసముగా మరియు నమ్మకముగా నెరవేర్చాడు.

మరొక వ్యక్తి, జోహాన్ డెండార్ఫర్, హాంగేరి వాస్తవ్యుడు, జర్మనీలోని సంఘమునకు పరివర్తన చెందాడు, మరియు 1911లో 17 సంవత్సరాల వయస్సులో బాప్తీస్మము పొందాడు. కొంత కాలమునకు అతడు హాంగేరికి తిరిగి వచ్చాడు. రెండవ ప్రపంచ యుద్ధము తరువాత, అతడు తన స్వదేశములో, డెబ్రిసిన్ పట్టణములో, వాస్తవముగా ఒక ఖైదీగా అతడు ఉన్నాడు. హాంగేరి జనులనుండి స్వాతంత్ర్యము కూడ తీసివేయబడింది.

సహోదరుడు డెండార్ఫర్‌ను ఎరుగని, సహోదరుడు వాల్టర్ క్రాజ్, అతని గృహ బోధకునిగా ఉండుటకు మరియు అతడిని క్రమంగా దర్శించుటకు నియమించబడ్డాడు. సహోదరుడు క్రాజ్, తన గృహ బోధన సహవాసిని పిలిచి, అతడితో చెప్పాడు, “సహోదరుడు జోహాన్ డెండార్ఫర్‌ను దర్శించుటకు మనము నియమించబడ్డాము. అతడిని చూచి సువార్త సందేశమును అతనికిచ్చుటకు నాతోపాటు వెళ్ళుటకు ఈ వారము నీకు వీలవుతుందా? తరువాత అతడన్నాడు, “సహోదరుడు డెండార్ఫర్ హాంగేరిలో నివసిస్తున్నాడు.”

ఉలికిపడిన అతడి సహవాసి అడిగాడు, “మనము ఎప్పుడు వెళతాము?”

“రేపు,” సహోదరుడు క్రాజ్ నుండి జవాబు వచ్చింది.

“మనము ఎప్పుడు తిరిగి వస్తాము?” సహవాసి అడిగాడు.

“ఓహ్, మనము తిరిగి వచ్చిన యెడల---దాదాపు ఒక వారములోపు,” సహోదరుడు క్రాజ్ జవాబిచ్చాడు.

జర్మనీలో ఈశాన్య దిక్కు ప్రాంతము నుండి హాంగేరి, డెబ్రిసిన్‌కు పెద్ద ప్రయాణము--- రైలు మరియు బస్సు ద్వారా ప్రయాణిస్తూ, ఇద్దరు గృహ బోధనా సహవాసులు సహోదరుడు డెండార్ఫర్‌ను దర్శించుటకు వెళ్ళారు. యుద్ధమునకు ముందునుండి సహోదరుడు డెండార్ఫర్‌కు గృహ బోధకులు ఎవరూ లేరు. ఇప్పుడు, అతడు ప్రభువు యొక్క ఈ సేవకులను చూసినప్పుడు, వారు వచ్చారన్న కృతజ్ఞతతో అతడు ముంచి వేయబడ్డాడు. మొదట అతడు వారితో కరచాలనము చేయటానికి తిరస్కరించాడు. బదులుగా, అతడు తన పడకగదిలోనికి వెళ్ళి సంవత్సరాలుగా అతడు దాచిన తన దశమభాగము ఉన్న ఒక డబ్బాను చిన్న బీరువా నుండి తీసాడు. అతడు దశమభాగమును తన గృహ బోధకులకు సమర్పించాడు, మరియు ఇలా అన్నాడు, “ఇప్పుడు, నేను ప్రభువుతో వర్తమానములో ఉన్నాను. ఇప్పుడు నేను ప్రభువు యొక్క సేవకుల చేతులను తాకుటకు యోగ్యతగా భావిస్తున్నాను!” అనేక సంవత్సరాలుగా సంఘముతో సంబంధము లేని, ఈ విశ్వాసుడైన సహోదరుడు, తన స్వల్పమైన ఆదాయముల నుండి విధేయతగా మరియు ఏకరీతిగా 10 శాతమును తీసి ఉంచాడని ఆలోచించుట తాను మాటలను మించి ప్రభావితం చేయబడ్డానని సహోదరుడు క్రాజ్ తరువాత నాతో చెప్పాడు. ఎప్పుడు లేక దానిని చెల్లించే అవకాశము తాను కలిగియుంటానా అని తెలియకుండా అతడు దాచాడు.

తొమ్మిది సంవత్సరాల క్రితం సహోదరుడు వాల్టర్ క్రాజ్ 94 సంవత్సరాల వయస్సులో చనిపోయాడు. అతడు తన

జీవితకాలమంతా విశ్వాసంగా మరియు విధేయతగా సేవ చేసాడు మరియు నాకు మరియు అతడిని ఎరిగిన వారందరికి ఒక ప్రేరేపణగా ఉన్నాడు. నియమితకార్యమును నెరవేర్చమని అడిగినప్పుడు, అతడు ఎన్నడూ ప్రశ్నించలేదు, అతడు ఎన్నడూ సణుగుకొనలేదు, మరియు అతడు ఎన్నడూ మినహాయింపులు చేయలేదు.

నా సహోదర, సహోదరిలారా, ఈ జీవితము యొక్క గొప్ప పరీక్ష విధేయత. "వారి దేవుడైన ప్రభువు వారికి ఆజ్ఞాపించిన సమస్త విషయములను వారు చేస్తారో లేదో చూచుటకు," "ఇక్కడ వారిని మనము రుజువు చేద్దాము," అని ప్రభువు చెప్పారు.

రక్షకుడు ప్రకటించారు: "నా హస్తములందు ఒక దీవెన కలిగియుండు వారందరు, ఆ దీవెన కొరకు నియమింపబడిన చట్టమునకు కట్టుబడియుంటారు, మరియు దాని షరతులు లోకము యొక్క పునాది వేయబడకముందు నుండి నియమింపబడినట్లుగా ఉన్నవి."11

విధేయతకు మన రక్షకుని కంటె గొప్ప మాదిరి ఎవరూ లేరు. ఆయనను గూర్చి పౌలు గమనించాడు:

"ఆయన కుమారుడైయుండియు, తాను పొందిన శ్రమలవలన విధేయతను నేర్చుకొనెను;

"మరియు ఆయన సంపూర్ణసిద్ధి పొందినవాడై, తనకు విధేయులైన వారికందరికిని నిత్య రక్షణకు కారకుడాయెను."12

సంపూర్ణమైన జీవితమును జీవించుట ద్వారా, ఆయన పరిశుద్ధ మిషనును గౌరవించుట ద్వారా దేవుని పట్ల రక్షకుడు నిష్కళంకమైన ప్రేమను రుజువుచేసాడు. ఆయన ఎన్నడూ అహంకారిగా లేడు. ఆయన ఎన్నడూ గర్వముతో ఉప్పొంగలేదు. ఆయన అపనమ్మకస్తునిగా ఎన్నడూ లేడు. ఆయన ఎప్పుడూ వినయునిగా ఉన్నాడు. ఆయన ఎప్పుడు నిజాయితీగా ఉన్నాడు. ఆయన ఎప్పుడు విధేయునిగా ఉన్నాడు.

మోసమునకు యాజమాని, దయ్యముచేత శోధింపబడుటకు అరణ్యములోనికి ఆయన ఆత్మచేత కొనపోబడినప్పటికిని, 40 దినములు మరియు 40 రాత్రులు ఉపవాసముండి మరియు ఆకలిగొని ఆయన శారీరకంగా బలహీనమైనప్పటికిని, దుష్టుడు మిక్కిలి ఆకర్షణీయమైన మరియు శోధించు ప్రతిపాదనలను యేసుకు ఇవ్వజూపినప్పుడు కూడ, ఆయన సత్యమని ఎరిగిన దానినుండి తొలిగిపోవుటకు తిరస్కరించుట ద్వారా విధేయతకు దైవిక మాదిరిని ఆయన మనకిచ్చారు.13

గెత్సేమనే యొక్క వేదనను ఎదుర్కొన్నప్పుడు, అక్కడ ఆయన గొప్ప బాధను సంహించారు, ఆలాగున "ఆయన చెమట నేలను పడుచున్న గొప్ప రక్తబిందువుల వలె ఆయెను,"14 "తండ్రీ, యీ గిన్నె నా యొద్దనుండి (తొలగించుటకు) నీ చిత్తమైతే తొలగించుము, అయినను నా యిష్టముకాదు, నీ చిత్తమే సిద్ధించును,"15 అని చెప్పట ద్వారా విధేయతగల కుమారుని మాదిరిని ఆయన నిదర్శనము చూపారు.

రక్షకుడు తన మొదటి అపొస్తలులకు ఉపదేశించినట్లుగా, ఆయన మీకు, నాకు ఉపదేశిస్తున్నాడు: "నన్ను వెంబడించుము." 16 విధేయులగుటకు మనము సమ్మతించుచున్నామా?

మనము ప్రభువు యొక్క ఆజ్ఞలకు ఇష్టపూర్వకంగా విధేయులమైనప్పుడు, మనము వెదకు జ్ఞానము, మనము ఆపేక్షించు జవాబులు, క్లిష్టమైన మరియు మారిపోవు లోకము యొక్క సవాళ్లను ఎదుర్కొనుటకు నేడు మనము కోరు బలము మనదగును. మరొకసారి ప్రభువు యొక్క మాటలను నేను ఉదాహరిస్తాను: "(దేవుని) ఆజ్ఞలు పాటించువాడు సత్యమునందు అతడు మహిమపరచబడి మరియు అన్ని విషయాలు తెలుసుకొను వరకు సత్యము మరియు వెలుగును పొందుతాడు."15

విధేయులకు వాగ్దానము చేయబడిన గొప్ప బహుమానములతో మనము దీవించబడాలని నేను వినయముగా ప్రార్థిస్తున్నాను. మన ప్రభువును మరియు రక్షకుడైన, యేసు క్రీస్తు నామములో నేను సాక్ష్యమిచ్చుచున్నాను, ఆమేన్.

**వివరణలు**

1. "Oh Say, What Is Truth?" *Hymns,* no. 272.
2. సిద్ధాంతము మరియు నిబంధనలు 93:24, 26--28.
3. 1 సమూయేలు 15:22.
4. సిద్ధాంతము మరియు నిబంధనలు 64:34.
5. 1 నీఫై 3:7.
6. ఆదికాండము 22:12.
7. ఆదికాండము 22:18.
8. Joseph F. Smith, "Discourse," *Deseret News,* Nov. 12, 1873, 644.
9. Gordon B. Hinckley, "If Ye Be Willing and Obedient," *Ensign,* Dec. 1971, 125.
10. అబ్రహాము 3:25.
11. సిద్ధాంతము మరియు నిబంధనలు 132:5.
12. హెబ్రీయులకు 5:8--9.
13. మత్తయి 4:1--11 చూడుము.
14. లూకా 22:44.
15. లూకా 22:42.
16. యోహాను 21:22.
17. సిద్ధాంతము మరియు నిబంధనలు 93:28.

©2013ద్వారా అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/12. అనువాద ఆమోదము: 6/12. 10665 421 యొక్క అనువాదము

## మన కాలము కొరకు బోధనలు

నాల్గవ ఆదివారము మెల్కీసెదకు యాజకత్వము మరియు ఉపశమన సమాజము యొక్క పాఠములు “మన సమయము యొక్క బోధనలు” ప్రత్యేకించబడినవి. ప్రతీ పాఠము, ఇటీవలి ప్రధాన సమావేశములో ఇవ్వబడిన ఒకటి లేక మరెక్కువ సందేశముల నుండి సిద్ధపరచబడవచ్చును. ఏ సందేశములు ఉపయోగించబడవచ్చునో స్టేకు మరియు జిల్లా అధ్యక్షులు ఎంపిక చేయవచ్చును లేదా ఈ బాధ్యతను బిషప్పు మరియు బ్రాంచి అధ్యక్షులకు అప్పగించవచ్చును. నాయకులు మెల్కీసెదకు యాజకత్వ సహోదరులు మరియు ఉపశమన సమాజ సహోదరీలు ఒకే ఆదివారము ఒకే సందేశములను అధ్యయనము చేయుట యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పవలెను.

నాల్గవ ఆదివారము పాఠములకు హాజరగుచున్న వారు ఇటీవలి సర్వసభ్య సమావేశపు సంచిక యొక్క ప్రతిని అధ్యయనము చేసి తీసుకొనివచ్చుటకు ప్రోత్సహించుచున్నాము.

ప్రసంగముల నుండి పాఠమును తయారుచేయుటకు సూచనలు

ఈ ప్రసంగము(ల) ను మీరు అధ్యయనము చేయుచుండగా పరిశుద్ధాత్మ మీతో నుండునట్లు ప్రార్థించుము. ఇతర వనరులు ఉపయోగించి సిద్ధపడుటకు మీరు శోధింపబడవచ్చును. కానీ సమావేశపు సందేశములు అనుమతించబడిన పాఠ్యాంశములు. సంఘము యొక్క ఇటీవల సర్వసభ్య సమావేశములలో బోధించబడిన ప్రకారము సువార్తను నేర్చుకొని దాని ప్రకారము జీవించుటకు ఇతరులకు సహాయము చేయుట మీ యొక్క బాధ్యత.

తరగతి సభ్యుల యొక్క అవసరములను తీర్చు సిద్ధాంతములు మరియు నియమముల కొరకు చూచుచూ ఆ ప్రసంగము (ల) ను పునర్వీక్షించుము. ఈ సత్యములను బోధించుటకు మీకు సహాయము చేయు కథలు, లేఖన ఉటంకములు, మరియు సందేశము(ల) లోని వ్యాఖ్యానముల కొరకు కూడా వెదకుము.

సిద్ధాంతములు మరియు నియమములను బోధించుటకు ఒక పాఠ్య ప్రణాళిక చేయుము. మీ పాఠ్య ప్రణాళిక తరగతి సభ్యులకు సహాయము చేయు ప్రశ్నలను కలిగియుండవలెను:

ఆ ప్రసంగము(ల)లో సిద్ధాంతములు మరియు నియమముల కొరకు చూడుము.

వాటి అర్థమును గూర్చి ఆలోచించుము.

మీకు అర్థమైనదానిని, ఉపాయములను, అనుభవములను మరియు సాక్ష్యమును పంచుము.

ఈ నియమములను మరియు సిద్ధాంతములను వారి జీవితములలో అన్వయించుము.

బోధింపబడిన నెలల పాఠములు

నాల్గవ ఆదివారపు పాఠ్య వనరులు

ఏప్రిల్ 2013 — అక్టోబరు 2013

ఏప్రిల్ 2013 సర్వసభ్య సమావేశములో ఇవ్వబడిన ప్రసంగములు

అక్టోబరు 2013--ఏప్రిల్ 2014

అక్టోబరు 2012 సర్వసభ్య సమావేశములో ఇవ్వబడిన ప్రసంగములు

ఏప్రిల్ మరియు అక్టోబరు నాలగవ ఆదివారపు పాఠములు గత సమావేశము నుండి లేక ఇటీవల జరిగిన దాని నుండి ఎంపికచేయబడవచ్చు. ఈ ప్రసంగములు అనేక భాషలందు లభ్యమగును.

# దర్శించి బోధించు సందేశము, మే 2013

## "నా యొద్దకు రండి"

**అధ్యక్షులు హెన్రీ బి. ఐరింగ్ చేత**

ప్రథమ అధ్యక్షత్వములో మొదటి సలహాదారులు

ఆయన మాటలు మరియు ఆయన మాదిరి ద్వారా, ఆయనకు ఎలా దగ్గర కాగాలమో క్రీస్తు మనకు చూపించారు. యేసు క్రీస్తు యొక్క కడవరి దిన పరిశుద్ధుల సంఘము యొక్క సమావేశములో మీతో ఉన్నందుకు నేను కృతజ్ఞత కలిగియున్నాను. ఇది ఆయన సంఘము. మనము ఆయన రాజ్యములో ప్రవేశించినప్పడు ఆయన నామమును మనపై తీసుకొంటాము. ఆయన దేవుడు, సృష్టికర్త, మరియు పరిపూర్ణుడు. మర్త్యులమైన మనము మరణము మరియు పాపమునకు లోబడియున్నాము. అయినప్పటికిని మనకు, మన కుటుంబాల కొరకు ఆయన ప్రేమయందు ఆయనకు దగ్గరగా రమ్మని ఆయన మనల్ని ఆహ్వానిస్తున్నారు: "నాకు దగ్గరగా రమ్ము మరియు నేను మీకు దగ్గరవుతాను; నన్ను శ్రద్ధగా వెదకుము మరియు మీరు నన్ను కనుగొంటారు; అడుగుడి, మరియు మీకివ్వబడును; తట్టుడి మీకు తెరవబడును."1

ఈ ఈస్టరు సమయములో మనము ఆయనను ఎందుకు ప్రేమిస్తున్నాము మరియు ఆయన ప్రియమైన స్నేహితులగుటకు ఆయన విశ్వాసులైన శిష్యులకు ఆయన చేయు వాగ్దానములను గూర్చి మనము జ్ఞాపకము చేయబడతాము. ఆ వాగ్దానము చేసిన రక్షకుడు, ఆయనకు మన సేవ యందు, ఆయన మన వద్దకు ఎలా వస్తారో మనకు చెప్పారు. మోర్మన్ యొక్క గ్రంథమును అనువదించుటలో ప్రవక్త జోసఫ్ స్మిత్‌తో అతడు సేవ చేసినప్పడు ఆలీవర్ కౌడరీకి బయల్పాటులో ఒక ఉదాహరణ ఉన్నది: "ఇదిగో, నీవు ఆలీవర్, మరియు నీ కోరికల వలన నేను నీతో మాట్లాడియున్నాను; కాబట్టి ఈ మాటలను నీ హృదయములో భద్రపరచుకొనుము. దేవుని ఆజ్ఞలను పాటించుటలో విశ్వాసముగా మరియు శ్రద్ధగా ఉండుము, మరియ నా ప్రేమ యొక్క బాహువులయందు నేను నిన్ను చుట్టివేయుదును."2

ఆజ్ఞలకు విధేయతను చూపు సాధారణమైన క్రియల ద్వారా రక్షకునికి దగ్గరగుటను మరియు ఆయన నాకు దగ్గరగుట వలన ఆనందమును నేను అనుభూతిచెందాను.

మీరు అటువంటి అనుభవములు కలిగియున్నారు. అది ఒక సంస్కార సమావేశమునకు హాజరగుటకు మీరు ఎన్నుకొన్నప్పడు కావచ్చు. నాకైతే అది నేను చాలా చిన్నవానిగా ఉన్నప్పడు ఒక సబ్బాతు. ఆ దినములలో మేము సాయంకాల సమావేశాలలో సంస్కారమును పొందేవారము. నా కుటుంబముతో మరియు పరిశుద్ధులతో సమావేశమగు ఆజ్ఞను నేను పాటించినప్పడు 64 సంవత్సరాల క్రితం ఒక రోజు యొక్క జ్ఞాపకము, ఇంకను నన్ను రక్షకునికి దగ్గరగా చేయును. అది బయట చీకటిగా మరియు చలిగా ఉన్నది. నా తల్లిదండ్రులతో ఆ సాయంత్రము సంఘ భవనములో నేను వెలుగును మరియు వెచ్చదనమును అనుభవించుట నాకు గుర్తున్నది. ఆయనను ఎల్లప్పడు జ్ఞాపకముంచుకొంటామని మరియు ఆయన ఆజ్ఞలను పాటిస్తామని మన నిత్య తండ్రితో నిబంధన చేస్తూ, అహరోను యాజకత్వముగల వారిచేత అందచేయబడిన సంస్కారమును మేము తీసుకొన్నాము.

సమావేశము ముగింపులో మేము "నాతో స్థిరముగా ఉండుము; 'సరైన సంధ్యవేళ," దానిలోని మాటలతో కీర్తనను పాడాము: "ఓ రక్షకుడా, ఈ రాత్రి నాతో ఉండుము."3

ఆ సాయంకాలము నేను రక్షకుని ప్రేమను మరియు సామీప్యతను అనుభవించాను. నేను పరిశుద్ధాత్మ యొక్క ఓదార్పును అనుభవించాను.

నా యౌవనములో ఆ సంస్కార సమావేశమందు నేను అనుభవించిన రక్షకుని ప్రేమ మరియు ఆయన సామీప్యత యొక్క భావములను మరొకసారి తిరిగి వెలిగింపచేయాలని నేను కోరుతున్నాను. అందుచేత నేను మరొక ఆజ్ఞను పాటించాను. నేను లేఖనములను పరిశోధించాను. వాటిలో, వారి ఇంటికి వచ్చి, వారితో స్థిరముగా ఉండమన్న వారి ఆహ్వానమునకు ఆయన జవాబిచ్చినప్పడు పునరుత్థానుడైన ప్రభువు యొక్క శిష్యులు అనుభవించిన దానిని నేను అనుభూతిచెందునట్లు పరిశుద్ధాత్మను కలిగియుండుటకు నేను మరలా తిరిగి వెళ్లగలనని నాకు తెలుసు.

ఆయన సిలువ శ్రమ మరియు సమాధి చేయబడిన తరువాత మూడవదినము గురించి నేను చదివాను. విశ్వాసులైన స్త్రీలు మరియు ఇతరులు సమాధినుండి రాయి తొలగించబడుట కనుగొన్నారు మరియు ఆయన శరీరము అక్కడలేదని చూసారు. ఆయన శరీరమును అభిషేకించుటకు ఆయన కొరకు ప్రేమతో వారు వచ్చారు.

నిలబడియున్న ఇద్దరు దూతలు వారు ఎందుకు భయపడుచున్నారని అడిగారు:

"సజీవుడైన వానిని మీరెందుకు మృతులలో వెదకుచున్నారు?

"ఆయన ఇక్కడలేడు, ఆయన లేచియున్నాడు; ఆయన ఇంక గలిలయలో ఉండినప్పడు,

"మనుష్యకుమారుడు పాపిష్టులైన మనుష్యుల చేతికి అప్పగింపబడి, సిలువవేయబడి, మూడవదినమందు లేవవలసియున్న దని ఆయన మీతో చెప్పిన మాట జ్ఞాపకము చేసుకొనుడని వారితో అనిరి."4

మార్కు సువార్తలో, అతడు ఒక దూత నుండి నడిపింపును చేర్చును: "మీరు వెళ్లి ఆయన మీకంటె ముందుగా

గలిలయలోనికి వెళ్ళుచున్నాడనియు, ఆయన మీతో చెప్పినట్టు అక్కడ మీరు ఆయనను చూతురనియు ఆయన శిష్యులతోను పేతురుతోను చెప్పడనెను."5

అపొస్తలులు మరియు శిష్యులు యెరూషలేములో కూడుకున్నారు. అవిధంగా ఉన్నట్లుగా, వారు భయపడ్డారు మరియు మరణము గురించి మరియు ఆయన పునరుత్థానము చెందుటను గూర్చిన నివేదికలు వారికే అర్థము కలిగియున్నవో వారు కలిసి మాట్లాడినప్పుడు ఆశ్చర్యపడ్డారు.

శిష్యులలో ఇద్దరు ఆ సాయంత్రము యెరూషలేము నుండి ఎమ్మాయునకు నడిచి వెళ్ళారు. పునరుత్థానుడైన క్రీస్తు రోడ్డుపై సందెచీకటిలో కనబడి వారితో నడిచెను. పునరుత్థానుడైన ప్రభువు వారి వద్దకు వచ్చెను.

ఆ సాయంత్రము వారితో నడుచుటకు లూకా సువార్త మనకు సాధ్యపరచును:

"జరిగిన ఈ సంగతులన్నిటినిగూర్చి యొకరితోనొకరు సంభాషించుచుండిరి. వారు సంభాషించుచూ ఆలోచించుకొనుచుండగా, యేసు తానే దగ్గరకు వచ్చి వారితో కూడ నడిచెను;

"అయితే వారాయనను గుర్తుపట్టలేకుండా వారి కన్నులు మూయబడెను.

"ఆయన మీరు నడుచుచు ఒకరితో ఒకరు చెప్పకొనుచున్న యీ మాటలేమని అడుగుగా వారు దుఃఖముఖులై నిలిచిరి.

"వారిలో క్లెయొపా అనువాడు--యెరూషలేములో బసచేయుచుండి, యీ దినములలో అక్కడ జరిగిన సంగతులు నీవొకడ వే యెరుగవా? అని ఆయనను అడిగెను."6

ఇశ్రాయేలును విమోచింపబోవువాడు ఈయనే అని వారు నమ్మినప్పడు, యేసు చనిపోయెనని వారి విచారము గురించి వారు ఆయనతో చెప్పారు.

ఈ విచారకరమైన మరియు దుఃఖించుచున్న శిష్యులతో ఆయన మాట్లాడినప్పడు, పునరుత్థానుడైన ప్రభువు యొక్క స్వర మునందు ఆప్యాయత ఉండియుండవచ్చు.

"అందుకాయన, అవివేకులారా, ప్రవక్తలు చెప్పిన మాటలన్నిటిని నమ్మని మందమతులారా,

"క్రీస్తు ఈలాగు శ్రమపడి తన మహిమలో ప్రవేశించుట అగత్యముకాదా అని వారితో చెప్పెను:

"మోషేయు సమస్త ప్రవక్తలును మొదలుకొని లేఖనములన్నిటిలో తన్నుగూర్చిన వచనముల భావము వారికి తెలిపెను."7

నేను చిన్న బాలునిగా ఉన్నప్పటి నుండి నా హృదయమును ఉత్తేజపరచిన క్షణము వచ్చింది:

"ఇంతలో తాము వెళ్ళుచున్న గ్రామము దగ్గరకు వచ్చినప్పడు ఆయన ఇంక కొంతదూరము వెళ్ళునట్లు అగపడగా,

"వారు సాయంకాలము కావచ్చినది, ప్రొద్దు గ్రుంకినది, మాతోకూడ ఉండుమని చెప్పి, ఆయనను బలవంతము చేసిరి గనుక ఆయన వారితో కూడ భోజనమునకు కూర్చోండెను."8

ఎమ్మాయు గ్రామము దగ్గరున్న ఆయన శిష్యుల ఇంటికి రమ్మని అడిగిన ఆహ్వానమును ఆ రాత్రి రక్షకుడు అంగీకరించాడు. ఆయన వారితో కూడ భోజనమునకు కూర్చోని, ఒక రొట్టెను పట్టుకొని స్తోత్రము చేసి దాని విరిచి వారికి పంచిపెట్టగా వారి కన్నులు తెరవబడి ఆయనను గుర్తుపట్టిరి; అంతట ఆయన వారికి అదృశ్యుడాయెను. ఆ దీవించబడిన శిష్యుల భావనలను లూకా మనకొరకు వ్రాసాడు: "ఆయన త్రోవలో మనతో మాటలాడుచు లేఖనములను మనకు బోధపరచుచున్నప్పడు మన హృదయము మనలో మండుచుండలేదా? అని యొకనితో ఒకడు చెప్పకొనిరి."9

వారికి జరిగినదానిని పదునొకండుగురు శిష్యులకు చెప్పటకు ఆ గడియలోనే ఇద్దరు శిష్యులు యెరూషలేమునకు తిరిగి వె ళ్ళారు. ఆ క్షణమందు రక్షకుడు మరలా కనబడెను.

ఆయన తండ్రి యొక్క పిల్లలందరి యొక్క పాపముల కొరకు ప్రాయశ్చిత్తఃము చేయుటకు మరియు మరణ బంధములను తెంచుటకు తన మిషనును గురించి ప్రవచనాలను ఆయన పునర్వీక్షించారు.

"ఆయన వారితో చెప్పెను, క్రీస్తు శ్రమపడి మూడవ దినమున మృతులలోనుండి లేచుననియు;

"యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో ఆయనపేరట మారుమనస్సును పాపక్షమాపణయు ప్రకటింపబడుననియు వ్రాయబడియున్నది.

"ఈ సంగతులకు మీరే సాక్షులు."10

అప్పడు ఆయన శిష్యులకు సత్యము అయినట్లుగా రక్షకుని మాటలు మనకూ అవిధంగా ఉన్నవి. మనము ఈ సంగతులకు సాక్షులము. మనము యేసు క్రీస్తు యొక్క కడవరి దిన పరిశుద్ధుల సంఘములోనికి బాప్తీస్మము పొందినప్పడు మనము అంగీకరించిన మహిమకరమైన ఆజ్ఞ శతాబ్దముల క్రితం మోర్మన్ యొక్క జలముల వద్ద ప్రవక్త ఆల్మా చేత మనకు స్పష్టపర చబడింది:

"మరియు ఇది జరిగెను అతడు వారితో చెప్పెను, ఇదిగో మోర్మన్ యొక్క జలములు ఇక్కడున్నవి (ఏలయనగా అవి ఆ విధ ముగా పిలువ బడినవి) మరియు ఇప్పడు మీరు దేవుని యొక్క సముదాయములోనికి రావలెనని మరియు ఆయన జను లని పిలువబడుటకు కోరిక కలిగియున్నారు మరియు అవి తేలికగునట్లు ఒకరి భారములు ఒకరి భరించుటకు ఇష్టపడుచు న్నందున;

"అవును మరియు మీరు దుఃఖించు వారితో దుఃఖపడుటకు అవును ఆదరణ యొక్క అవసరములో ఉన్నవారిని ఆదరించు టకు మరియు మీరు దేవుని ద్వారా విమోచింపబడునట్లు, మరియు మొదటి పునరుత్థానము వారిలో లెక్కింపబడుటకు

మీరు నిత్యజీవము కలిగియుండుటకు, మరణము వరకు కూడ మీరు ఉండు అన్ని సమయములలో అన్ని విషయములలో మరియు అన్ని స్థలములలో దేవునికి సాక్షులుగా నిలబడుటకు ఇష్టపడుచున్నారు---

"ఇప్పడు నేను మీతో చెప్పచున్నాను, ఇది మీ హృదయముల యొక్క కోరిక అయిన యెడల ఆయన మీపైన తన ఆత్మను అధిక విస్తారముగా కుమ్మరించునట్లు మీరు ఆయనను సేవించుదురని మరియు ఆయన, ఆజ్ఞలు పాటించుదురని మీరు ఆయనతో ఒక నిబంధనలోనికి ప్రవేశించియున్నారు; కావున ఆయన యెదుట ఒక సాక్షిగా ప్రభువు నామమందు బాప్తీస్మము పొందుటకు వ్యతిరేకముగా మీరేమి కలిగియున్నారు?

"మరియు ఇప్పడు జనులు ఈ మాటలు వినినప్పడు, వారు తమ చేతులతో సంతోషమునకు చప్పట్లు కొట్టిరి మరియు కేకవేసిరి; మా హృదయముల యొక్క కోరిక ఇదే."11

మనము జీవించుచున్నంత కాలము అవసరతలో ఉన్నవారిని పైకెత్తుటకు మరియు రక్షకుని యొక్క సాక్షులుగా ఉండుటకు రెండిటి నిబంధన క్రింద మనము ఉన్నాము.

రక్షకుని కొరకు ప్రేమను మరియు మన కొరకు ఆయన ప్రేమను అనుభూతిచెందినప్పడు మాత్రమే మనము విఫలము కాకుండా దానిని చేయగలుగుతాము. మనము చేసిన వాగ్దానములకు మనము విశ్వాసముగా ఉన్నప్పడు, ఆయన కొరకు మన ప్రేమ వృద్ధిచెందుటను భావిస్తాము ఎందుకనగా మనము ఆయన శక్తిని మరియు ఆయన సేవయందు మనకు దగ్గరగా చేయుటను భావిస్తాము.

ఆయన విశ్వాసులైన శిష్యులకు ప్రభువు యొక్క వాగ్దానమును అధ్యక్షులు థామస్ ఎస్. మాన్‌సన్ తరచు మనకు గుర్తు చేసారు: "మిమ్మల్ని ఎవరైతే అంగీకరిస్తారో, అక్కడ నేను కూడ ఉంటాను, ఏలయనగా నేను మీ ముఖము యెదుట వెళతాను. నేను మీ కుడివైపు మరియు మీ ఎడమవైపు ఉంటాను, మరియు నా ఆత్మ మీ హృదయములలో ఉండును, మరియు మిమ్మల్ని మోయుటకు నా దూతలు మీ చుట్టూ ఉంటారు."12

మీరు, నేను ఆయన మనకు దగ్గరగా భావించుటకు మరొక మార్గమున్నది. మనము ఆయన సమర్పించబడిన సేవనిచ్చినప్పడు, మన కుటుంబాలలో మనము ప్రేమించువారికి ఆయన దగ్గరగా చేయును. ప్రభువు సేవలో వెళ్ళుటకు లేక నా కుటుంబమును విడిచి వెళ్ళుటకు నేను పిలవబడిన ప్రతీసారి, ప్రభువు నా భార్యను మరియు నా పిల్లలను దీవిస్తున్నాడని నేను చూడగలిగాను. ఆయన ప్రేమగల సేవకులను మరియు వారిని ఆయనకు దగ్గరగా చేయు అవకాశములను సిద్ధపరిచాడు.

అదే దీవెనను మీరు మీ జీవితాలలో అనుభవించారు. మీలో అనేకులు నిత్య జీవపు బాటను తప్పిపోయి సంచరించు ప్రియమైన వారిని కలిగియున్నారు. వారిని తిరిగి తెచ్చుటకు మీరింకా చేయాల్సిందేమిటని మీరు ఆశ్చర్యపడ్డారు. మీరు ఆయనను విశ్వాసమందు సేవ చేసినప్పడు వారికి దగ్గరగుటకు మీరు ప్రభువుపై ఆధారపడగలరు.

తమ కుటుంబాలనుండి వారు దూరముగా వెళ్ళినప్పడు జోసఫ్ స్మిత్ మరియు సిడ్నీ రిగ్డన్‌కు ప్రభువు యొక్క వాగ్దానము మీకు గుర్తుందా: "నా స్నేహితులైన సిడ్నీ మరియు జోసఫ్, మీ కుటుంబాలు క్షేమంగా ఉన్నాయి; వారు నా హస్తములలో ఉన్నారు, మరియు నాకు మేలుగా కనబడినదానిని వారికొరకు నేను చేస్తాను; నాయందు సమస్త శక్తి ఉన్నది."13

ఆల్మా మరియు రాజైన మోషైయ వలె, మీలో కొందరు విశ్వాసులైన సేవకులు ప్రభువును చాలా కాలము, చాలా బాగా సేవ చేసారు, ప్రభువు కొరకు వారి తల్లిదండ్రుల త్యాగమును లక్ష్యపెట్టకుండా త్రోవతప్పిపోయిన పిల్లలను కలిగియున్నారు. మిగిలిన ప్రేమగల, విశ్వాసులైన జనుల నుండి సహాయముతో కూడ, మీ వలె, వారు తమకు చేయగల సమస్తమును చేసారు.

ఆల్మా మరియు పరిశుద్ధులు అతని కుమారుడు మరియు రాజైన మోషైయ కుమారులను గూర్చి ప్రార్థన చేసారు, మరియు ఒక దూత వచ్చింది. మీ ప్రార్థనలు మరియు వారి విశ్వాసమును సాధన చేయు వారందరి ప్రార్థనలు మీ కుటుంబ సభ్యులకు సహాయపడుటకు ప్రభువు యొక్క సేవకులను తెచ్చును. ఈ జీవితములో మరియు నిత్యత్వములో కుటుంబాలను నాశనము చేయుట ఎవరి ఉద్దేశమో, ఆ సాతాను మరియు అతడి అనుచరులచేత వారు ముట్టడిచేయబడినప్పడు కూడ, దేవుని గృహమునకు మార్గమును ఎన్నుకొనుటకు అవి వారికి సహాయపడతాయి.

వారి తిరుగుబాటుయందు చిన్నవాడైన ఆల్మా మరియు మోషైయ కుమారులకు దూత చేత మాట్లాడబడిన మాటలు మీకు గుర్తున్నాయి: "మరియు తిరిగి ఆ దేవదూత చెప్పెను; ఇదిగో ప్రభువు తన జనుల యొక్క ప్రార్థనలను మరియు తన సేవకుడైన నీ తండ్రి ఆల్మా యొక్క ప్రార్థనలు కూడ వినియున్నాడు; ఏలయనగా నీవు సత్యము యొక్క జ్ఞానమునకు తేబడ వలెనని నిన్ను గూర్చి అధిక విశ్వాసముతో అతడు ప్రార్థన చేసియున్నాడు; కాబట్టి ఈ ఉద్దేశము నిమిత్తము ఆయన సేవకుల యొక్క ప్రార్థనలు వారి విశ్వాసమును బట్టి జవాబు పొందునట్లు దేవుని యొక్క శక్తి మరియు అధికారమును గూర్చి నిన్ను ఒప్పించుటకు నేను వచ్చియున్నాను."14

ప్రార్థించి, ప్రభువుకు సేవ చేయు వారైన మీకు, మీ కుటుంబమునకు మీరు కోరు సమస్త దీవెనను మీరు కలిగియుంటారని నేను వాగ్దానము చేస్తున్నాను. కాని రక్షకుడు మీకు దగ్గరవుతారని మరియు శ్రేష్ఠమైన దానితో మిమ్మల్ని, మీ కుటుంబమును దీవిస్తారని నేను వాగ్దానము చేయగలను. ఆయన ప్రేమ యొక్క ఆదరణను మీరు కలిగియుంటారు మరియు ఇతరులకు సేవ చేయుటలో మీ బాహువులను చాపినప్పడు, ఆయన దగ్గరగు జవాబును మీరు

అనుభూతిచెందుతారు.

అవసరతలో ఉన్నవారి గాయములను మీరు కట్టి, మరియు పాపములో విచారిస్తున్న వారికి ఆయన ప్రాయశ్చిత్తఃము శుద్ధి చేయుటను దయచేసినప్పడు, ప్రభువు యొక్క శక్తి మిమ్మల్ని ఆమోదించును. మన పరలోక తండ్రి యొక్క పిల్లలకు సహాయపడి మరియు దీవించుటకు మీతోపాటు ఆయన బాహువులు చాపబడియున్నవి.

మనందరికి మహిమకరమైన ఇంటికి తిరిగిరాక సిద్ధపడియుంచబడింది. తరువాత మనము ప్రేమించిన ప్రభువు యొక్క వాగ్దానము నెరవేర్చబడుటను మనము చూస్తాము. ఆయన మరియు మన పరలోక తండ్రితోపాటు నిత్యజీవములోనికి ఆయనే మనల్ని స్వాగతిస్తారు. యేసు క్రీస్తు దానిని ఈవిధంగా వివరించారు:

“నా సీయోనును తీసుకొనివచ్చుటకు వెదకుము. అన్ని విషయములందు నా ఆజ్ఞలను పాటించుము.

“మరియు, మీరు నా ఆజ్ఞలను పాటించి, అంతము వరకు సహించిన యెడల, మీరు నిత్యజీవము కలిగియుంటారు, అది దేవుని వరములన్నిటికంటె మిక్కిలి గొప్పది.”15

“జీవించువారు భూమిని స్వతంత్రించుకొందురు, మరియు చనిపోయినవారు వారి పనులనుండి విశ్రాంతి పొందుతారు, మరియు వారి కార్యములు వారిని అనుసరించును: నా తండ్రి యొక్క నివాసములలో ఒక కిరీటమును వారు పొందెదరు, అది నేను వారికొరకు సిద్ధపరిచాను.”16

పరలోక తండ్రి యొక్క ఆహ్వానమును ఆత్మ ద్వారా అనుసరించగలమని నేను సాక్ష్యమిచ్చుచున్నాను: “*ఈయన నా ప్రియమైన కుమారుడు. ఆయనను ఆలకించుము*!” 17

ఆయన మాటలు మరియు ఆయన మాదిరి ద్వారా, ఆయనకు దగ్గరగా ఎలా రావాలో క్రీస్తు మనకు చూపించారు. ఆయన సంఘములోనికి బాప్తీస్మపు ద్వారము ద్వారా ప్రవేశించుటకు ఎన్నుకొన్న పరలోక తండ్రి యొక్క ప్రతిబిడ్డ, ఆయన సువార్త బోధింపబడుటకు మరియు “నా యొద్దకు రమ్ము,”18 అను ఆయన ఆహ్వానమును ఆయన పిలవబడిన సేవకులనుండి వినుటకు అవకాశమును కలిగియుంటాము.

భూమిమీద ఆయన రాజ్యములో మరియు ఆత్మ లోకములో ఆయన యొక్క ప్రతీ నిబంధన సేవకుడు, వారు ఇతరులను దీవించి మరియు ఆయన కొరకు సేవ చేసినప్పడు ఆయన నడిపింపును పొందును. తరువాత వారు ఆయన ప్రేమను భావించి మరియు ఆయనకు దగ్గరగుటలో సంతోషమును కనుగొంటారు.

ఎమ్మాయు రోడ్డుపై ఇంటిలోని ఇద్దరు శిష్యులతో ఆ సాయంత్రము నేను ఉన్నంత నిశ్చయముగా నేను ప్రభువు యొక్క పునరుత్థానమును గూర్చి ఒక సాక్షిని. పామైరా చెట్లపొదలలో ఒక ప్రకాశవంతమైన ఉదయకాలపు వెలుగులో తండ్రి మరియు కుమారుని అతడు చూచినప్పడు, జోసఫ్ స్మిత్ అంత నిశ్చయముగా ఆయన జీవిస్తున్నాడని నేను ఎరుగుదును. ఇది యేసు క్రీస్తు యొక్క నిజమైన సంఘము. అధ్యక్షులు థామస్ ఎస్. మాన్‌సన్ కలిగియున్న యాజకత్వపు తాళపు చెవులందు మాత్రమే మన పరలోక తండ్రి మరియు ప్రభువైన యేసు క్రీస్తుతో శాశ్వతంగా జీవించుటకు కుటుంబాలుగా బంధింపబడుటకు మనకు అధికారమున్నది. తీర్పు దినమును మనము రక్షకుని యెదుట, ముఖాముఖిగా నిలబడతాము. ఈ జీవితములో ఆయన సేవ యందు ఆయనకు దగ్గరైన వారికి ఈ మాటలను వినుటకు సంతోషకరమైన సమయము: “భళా నమ్మకమైన మంచి దాసుడా.”19 పునరుత్థానుడైన రక్షకుని మరియు మన విమోచకుని యొక్క సాక్షిగా నేను యిలాగు యేసుక్రీస్తు నామములో, సాక్ష్యమిచ్చుచున్నాను, ఆమేన్.

## వివరణలు


1. సిద్ధాంతము మరియు నిబంధనలు 88:63.
2. సిద్ధాంతము మరియు నిబంధనలు 6:20.
3. “Abide with Me; ’Tis Eventide,” *Hymns*, no. 165.
4. లూకా 24:5--7.
5. మార్కు 16:7.
6. లూకా 24:15--18.
7. లూకా 24:25--27.
8. లూకా 24:28--29.
9. లూకా 24:32.
10. లూకా 24:46--48.
11. మోషైయ 18:8--11.
12. సిద్ధాంతము మరియు నిబంధనలు 84:88.
13. సిద్ధాంతము మరియు నిబంధనలు 100:1.
14. మోషైయ 27:14.
15. సిద్ధాంతము మరియు నిబంధనలు 14:6--7.
16. సిద్ధాంతము మరియు నిబంధనలు 59:2.
17. జోసఫ్ స్మిత్---చరిత్ర 1:17.
18. మత్తయి 11:28.
19. మత్తయి25:21.


© 2013 అన్ని హక్కులు కలిగియున్నది. యు ఎస్ ఎ నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/12. అనువాద ఆమోదము: 6/12. 10665 421 యొక్క అనువాదము.